# Eastern Power
# ఈస్టర్న్ పవర్

Serving with Smile







The Annual Bilingual News Letter of APEPDCL 2008




## విద్యుత్ పంపిణీ .. ప్రసార నష్టాలనివారణలో
# ఏపీఈపీడీసీఎల్ రికార్డు

రాష్ట్ర ఇంధన,బొగ్గు,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ ఆలీ షబ్బీర్ విద్యుత్ పంపిణీ ప్రసార నష్టాలను తొమ్మిది శాతానికి తగ్గించుకుని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ(ఏపీఈపీడీసీఎల్) ప్రపంచ రికార్డు సృష్టించిందని అన్నారు. 25 అక్టోబర్ 2008 సాయత్రం




ఏపీఈపీడీసీఎల్ నూతనంగా నిర్మించిన తాటిచెట్ల పాలెం 33-11 కె.వి.ఇండోర్ సబ్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంపిణి ప్రసారనష్టాలు రాష్ట్రంలో 19 శాతం ఉండగా ఏపీఈపీడీసీఎల్‌లో మాత్రం 9 శాతానికి తగ్గించుకుని ప్రపంచ రికార్డును సృష్టించిందని చెప్పారు. ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లోనూ టి అండ్ డి నష్టాలు 12 నుంచి 15 శాతం వరకు ఉంటాయని అన్నారు. విద్యుత్ పంపిణీ ప్రసార నష్టాలను తగ్గించడంలో కిందస్థాయి సిబ్బందినుంచి అందరి కృషి పట్టుదల ఉన్నాయని అయన అభినందిచారు. కార్యక్రమంలో నగర మేయర్ పులుసు జనార్ధన రావు, స్థానిక ఎం.ఎల్.ఏ. ఎస్.రంగరాజు, ఎంఎల్‌సీ రత్నకూమారి, సీజీఎం రమేష్ ప్రసాద్, ఎస్.ఇ., బి.శేషుకుమార్, డి.ఇ.సూర్య ప్రతాప్‌తదితరులు పాల్గొన్నారు.

# 2009
# Happy New Year



Happy New Year to everyone. I wish you all the employees of this company and their family members a very happy new year and hope that you have an enriching, successful and prosperous year ahead.

This is the ninth year of this great company and we face many exciting opportunities and challenges.

Progress is … essential in one's life. It assumes prominence in one's individual life and in an organizations. Where there is growth there is happiness. In our march towards development, we may come across many obstacles, which one should over come with determination. The taste of success knows no bounds.

We have achieved remarkable progress in lighting up towns, villages and remote areas in the Eastern region of the state. Our company is on the path of progress and has emerged as one of the most efficient and progressive power distribution utilities in the country which is a testimony to the hardwork & dedication of all of you. To attain higher growth and more more rapidly on the path of progress demand sustained commitment and hard work from all of us.

It would be the endeavor of the company to bring the latest technology within the reach of common man and provide better services. With the introduction of ATP machines we have succeeded in mitigating the problems faced by the consumers while paying their monthly electricity bills. For the first time in the country we have distributed CFL lamps free of cost to the consumers. I am happy the company has been awarded 9001:2000 in recognition of the quality services to the consumers in the five districts. This is a testimony for the company's success, and I thank all the employees. Progress is a continuous process and let us march ever faster on the path …….

Once again, I wish each and every one of you a most successful year ahead

(N.Gulzar)
Chairman & Managing Director

> >>

# IVRS for 155333 Call Centre



Eastern Power Distribution Company of Andhra Pradesh Limited (APEPDCL) is embarking on a drive to provide next generation of customer services, unheard of in the Indian power distribution sector. As part of this initiative APEPDCL has launched a series of customer friendly services based on its state-of-the-art centralized call center. Sri. N.Gulzar, Chairman and Managing Director, APEPDCL inaugurated the IVRS facility to 155333 electricity call center in customer care center at VUDA Udyogabhavan, Siripuram on December 6th 2008. These services will be first launched in Visakhapatnam city and this facility will be extended to other centres.

On this occasion CMD announcing many customer service initiatives basically.

**Single Number for all Consumers:** All the calls made to 155333 from any where in the 5 districts of APEPDCL will land at the centralized call center in Visakhapatnam. The call center is operated round the clock throughout the year.

**Single number for all services :** Customers can use a single number (155333) to seek information, lodge complaints (including power failure, billing, payments), inform about power theft, and register service requests (including new service connection, title transfer, category change, load enhancement requests) over phone.

**Interactive Voice Response System (IVRS):** An advanced IVR system helps the customers to easily retrieve the required information, lodge complaints and place service requests without the intervention of customer representatives at the call center.

**Customer facilitation centers:** If a complaint or service request requires a fee to be paid to APEPDCL or some documents to be submitted, the complaint/request is registered and the caller is requested to visit the nearest customer facilitation center by referring the registration number. All such complaints/requests would be resolved as per the service levels defined by the citizen charter, after the payment of fee and document submission.

**Door-step services:** If the customers do not have the time or convenience to visit the customer facilitation centers, they can avail the door-step service at a nominal charge. A messenger will be dispatched to customer premises to collect the fee and documents and issue a receipt for the same.

**Privilege Desks:** Exclusive customer support desks will be setup for high value and HT consumers and senior citizens to quickly register and resolve their requests.

These services are powered by advanced Customer Care and Interaction Management software's eCare and eCall (of Phoenix mPower product suite) developed and deployed by Phoenix IT Solutions Ltd, Visakhapatnam on Software as a



Service (Saas) model. Together they facilitate APEPDCL to offer many such services from concept to delivery with advanced features like ACD, CTI Skill based rooting, SMS, GIS /SCADA integration, call monitoring, recording, reporting, etc.

In a move to encourage customers to offering the IVRS and door-step services, APEPDCL will be awarded surprise gifts.

Directors V.Suryanarayana, H.Y.Doara, Y.Narayana, CGM (O&CS) B.Ramesh Prasad, Phoenix IT Solutions M.D., G.S.Murali Krishna, GM (CS) M.Sambaiha,S.E., Visakhapatnam circle B.Seshukumar were participated.

# 155333 విద్యుత్ కాల్ సెంటర్‌కు

# ఫోన్‌చేయండి...సమస్యల పరిష్కారంతోపాటు...బహుమతులు అందుకోండి

## విద్యుత్ కాల్ సెంటర్‌కు ఫినిక్స్ ఐ.టి.సొల్యూసన్స్ సాంకేతిక సహకారంతో ఐవిఆర్ఎస్ సదుపాయం

## ప్రారంభించిన ఏపీఈపీడీసీఎల్ - సీఎండీ ఎన్.గుల్జార్



ఏపీఈపీడీసీఎల్ 155333 విద్యుత్ కాల్ సెంటర్‌కు ఫోన్‌చేస్తే సమస్యలు పరిష్కారం అవడమే కాదు... అదనంగా బహుమతులు అందుకునే అవకాశం కలగవచ్చు. విద్యుత్ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతిక సేవలు అందించడానికి ఫినిక్స్ ఐ.టి.సొల్యూషన్స్ సాంకేతిక సహకారంతో కాల్ సెంటర్‌సేవలకు ఐవిఆర్ఎస్ సదుపాయాన్ని ప్రవేశపెట్టారు. కొత్తగా వినియోగదారుల సౌలభ్యంకోసం ప్రవేశపెట్టిన ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సేవలను ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఎన్.గుల్జార్ శనివారం ఉదయం సిరిపురంలోని ఉడా ఉద్యోగభవన్‌లోని విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రంలో ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ విధానంతో విద్యుత్ వినియోగదారులు తెలుగు,ఇంగ్లీష్, హింది బాషల్లో సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. విద్యుత్ సమస్యలకు ఫోన్‌ద్వారానే అధికారులు స్పందించి వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. విశాఖపట్నం నగర పరిధిలోని జోన్-1,జోన్-2 విద్యుత్ వినియోగదారులకు ఐవిఆర్ఎస్ సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కంపెనీ పరిధిలోని ఐదు జిల్లాల్లోని విద్యుత్ కాల్ సెంటర్లకు ఐవిఆర్ఎస్ విదానాన్ని 2009 జనవరి 1నుంచి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు సింగిల్ నెంబర్ 155333 ద్వారా అన్ని సేవలు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్ని స్తున్నామని తెలిపారు.ఐవిఆర్ఎస్ విధానం అమలులోకివచ్చినతరువాత విద్యుత్ సంబందిత సేవలు పొందాలనుకున్న వినియోగదారులు కార్యాలయాలచుట్టు తిరగనవసరంలేదని సీఎండి తెలిపారు.విద్యుత్ మీటర్ పొందాలన్నా, అదనపులోడు కావాలన్నా కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి చిరునామా ఇస్తే చాలని వారి ఇంటి వద్దకే వెళ్ళి దరఖాస్తులుస్వీకరించి వినియోగదారులకు కావాల్సిన సదుపాయాలను వారిఇంటివద్దనే కల్పిస్తామని అన్నారు. ఇంటివద్దనే సేవలు అందించడానికి నామమాత్రపుచార్జిలను వసూలుచేయడం జరుగుతుందని తెలిపారు.

## అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

ఐవిఆర్ఎస్ సేవలను ఫినిక్స్ ఐ.టి.సొల్యూషన్స్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రూపొందించిందని సీఎండీ గుల్జార్ తెలిపారు. ఫినిక్స్ నూతనంగా ఇ-కేర్ మరియు ఇ-కాల్ ఇంటరాక్టివ్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ను అభివృద్ధిచేసి అందజేసిందని తెలిపారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగదారులకు కంపెనీ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు.

ఐవిఆర్ఎస్ సేవలు వినియోగించుకునే విధానంపై రూపొందించిన కరపత్రాలను సీఎండీ గుల్జార్ ఈ సందర్భంగా విడుదలచేశారు. ఐవిఆర్ఎస్ ప్రవేశపెట్టిన



సందర్భంగా 155333 విద్యుత్ కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి సేవలను వినియోగించుకునే వినియోగదారుల కు వారం వారం బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రతి వారం బహుమతులతోపాటు చివరగా బంపర్‌బహుమతి ఉంటుందని తెలిపారు. ఐవిఆర్ఎస్ విదానాన్ని వినియోగదారుల్లోకి తీసుకువెళ్ళడానికి కొన్ని ప్రొత్సాహకబహుమతులను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు.

కార్యక్రమంలో డైరెక్టర్లు వి.సూర్యనారాయణ,హెచ్.వై.దొర, వై.నారాయణ, సీజీఎం (ఓ అండ్ సీఎస్) బి.రమేష్ ప్రసాద్, ఫినిక్స్ సంస్థ అధినేత జి.ఎస్.మురళి కృష్ణ, జీఎం సీఎస్ మామిడి సాంబయ్య, విశాఖపట్నం బి.శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# VIDUYUTH ADALATHS AND SPANDANA TO SOLVE POWER PROBLEMS




The APEPDCL chairman Natrajan Gulzar has taken to initiative to solve the problems of the consumers. The chairman in consultation with senior officials of the department has been able to solve various problems of the consumers. The company solved 74 out of 75 complaints received from the consumers. The Eastern Power Distribution Distribution Company of Andhra Pradesh Limited (APEPDCL) has decided to conduct Vidyut Adalats at all mandal headquarters on a monthly basis in a bid to address grievances of the consumers. The Vidyut Adalats will redress grievances such as wrong meter readings, defective meters and low voltages on the spot. Under the new initiative, Vidyut Adalats will be held on very Monday at all mandals in a sub-division will be covered in the morning and two in the afternoon.

# IMPLEMENTATION OF QMS



As a progressive and forward looking organization, the APEPDCL has taken up many initiatives to · Create customer delight · Introduce technology with a human face · Bring about higher maturity and institutionalized systems

To catalyze the process and to successfully achieve many such targets the APEPDCL has decided to implement ISO 9001:2000 Quality Management System standards.

The implementation, which had begun as a phased activity, at all the departments of the Corporate Office and at the five Operation Divisions of Srikakulam, Vizianagaram, Zone-II/Visakhapatnam, Kakinada & Tadepalligudam.

The activities started with Gap analysis during Oct 07 followed by documentation, training, implementation and audits at these offices, which were certified during May 08.

**The following are the few activities carried out in this process.**

- Fire Hazards & fire safety awareness program
- Review by top management on implementation of QMS
- Audit by Certification agency
- Certification presentation



With this achievement, the responsibility of the APEPDCL has increased in offering best services to its consumers.

As a next goal, in the second phase, APEPDCL has expanded the implementation to the entire company (111 offices) towards the desired status of certification by the end of Mar'09.

In the direction of implementation of QMS at all the above 111 offices, the following are the activities initiated from June 08.

- Gap analysis to assess the current preparedness of APEPDCL against the ISO 9001:2000 standards.
- Draft and finalize the Implementation action plan.
- Awareness Training Programs
- Internal Auditor Training Course
- Finalizing Policy, objectives and efficiency parameters.

## ఐఎస్ఓ గుర్తింపుకోసం కలసికట్టుగా పనిచేయాలి



ప్రతి ఉద్యోగి అధికారి ఐఎస్ఓ గుర్తింపు కోసం కలసికట్టుగా పనిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ(ఏపీఈపీడీసీఎల్) శ్రీకాకుళం సర్కిల్ ఎస్.ఇ. వజ్జ కృష్ణ అన్నారు. శ్రీకాకుళం సర్కిల్ కార్యాలయంలో ఆయన ఉద్యోగులకు అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఇందులో ఐఎస్ఓ కన్సల్టెంట్ రామనారాయణ ఐఎస్ఓ వల్ల ఉపయోగాలును వివరించారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైనసేవలు అందించడానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. ఏపీఈపీడీసీఎల్‌ను పూర్తిస్థాయిలో ఐఎస్ఓ కంపెనీగామార్చాలని ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పలువురు డి.ఇ.లు అధికారులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు దూరం




పనిచేసే చోట కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ(ఏపీఈపీడీసీఎల్) ఏడీఇ పి.యోగీశ్వర రావు అన్నారు. నరసన్నపేట ఏపీఈపీడీసీఎల్ సబ్-డివిజనల్ కేంద్రంలో ఐఎస్ఓ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులకు ప్రమాదాలనివారణపై సమావేశాన్ని 17 డిసెంబర్ 2008న నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్‌ను ప్రమాదరహిత కంపెనీగా రూపొందించడానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. ఏపీఈపీడీసీఎల్ అంతర్జాతీయ ప్రామాణిక దృవపత్రాలను పొందడానికి అందరుకలసికట్టుగాపనిచేయాలని కోరారు.

# Provide services on par with International standard : Gulzar



The Chairman & Managing Director of APEPDCL N. Gulzar has called upon the employees to work with an aim to provide qualitative services to the consumers. Inaugurating a three day ISO 9001-2000 Internal audit training programme on 4 Sept, 2008 at Hotel Sri Kanya Partoon , he called upon the employees to strive for the development of the company. He said the company stood in the forefront is achieving the ISO recognition certificate. He urged the employees to work hard for attaining ISO certificates in all circles and divisions. He said the company's corporate office, five sub-divisions have attained ISO certificate. He urged employees to work for similar recognition to 12 more divisions and ERO offices. He said if the company 12 operations attain the ISO certification APEPDCL would be first company to achieve the distinction.

APEPDCL Operations Director V. Suryanaryana, CGM (O&CS) B Ramesh Prasad, Visakhapatanam Circle SE B Sesh Kumar, ISO consultant Ramnarayana took part.





# APEPDCL has received appreciation from the Rural Electrification Works



Eastern Power Distribution Company of A.P Limited has received appreciation from the Rural electrification Corporation for implementation of works. A review meeting, taken up under the Bank of Japan for International Cooperation, was held here on Friday, Directors of Central, Southern and Northern Power Distribution Companies participated in the meeting, REC Executive Director Ram Ramam, presided.

# ISO Certification for APEPEDCL Corporate Office




The APEPECL coporate office which is stiving to provide services on par with international standards has received ISO 9001-2000 certificate. CMD N. Gulzar recieved the certificate at a function held on the corporate office premises on May 27, 2008. Gulzar said so far five operation divisions have recieved ISO certifications and efforts are on to get ISO certification for other departments. He complimented the services of the employees in achieving this distinction. Directors V Suryanarayana, HY Dora, CGM (O&CS), B Ramesh Prasad were present.



# New APEPDCL Director



Y.Narayana assumed office as Director, Easternpower Distribution Company of Andhra Predsesh Limited (APEPDCL) here on 4th Dec 2008. Prior to his elevation to this possition, Mr. Narayana had worked as Chief General Manager, APSPDCL, Tirupathi and Chairmen, CGRF, Hyderabad . He had joined APSEB as Junior Engineer in 1970 at Madanapalli of Chittour District.

# RGGVY Leaflet Released



Proposals have been finalized for provision of electricity to eight lakh families under the jurisdiction of AP Eastern Power Distribution company, said JMD of Transco K. Vijayanand. He released pamphlets on the Power for just Rs. 125 scheme at the corporate office here on 27th Sept 2008. APEPDCL CMD N.Guljar, and Director, AP Transco Grid Operations, K. Gopala Krishna, participated.

# ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయాన్ని సందర్శించిన ఏపీ ట్రాన్స్‌కో జె.ఎం.డి



ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ కార్పొరేట్‌కార్యాలయాన్ని ఏపీ ట్రాన్స్‌కో జె.ఎం.డి. విజిలెన్సు అండ్ సెక్యూరిటీ విభాగం ఉమేష్ షారాఫ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఎన్.గుల్జార్ సంస్థలోప్రారంభించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆయనకు చూపించారు. అత్యాధునిక స్కాడా పరిజ్ఞానంతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరాచేయవచ్చని సాంకేతిక పరమైన ఇబ్బందులను అరికట్టవచ్చని వివరించారు. స్కాడా పనితీరును జి.ఎం. ఎనర్జీ ఆడిట్ కె.వి.వి.సత్యన్నారాయణను అడిగితెలుసుకున్నారు. సీఎండీ గుల్జార్ విద్యుత్ పంపిణి ప్రసార నష్టాలను తగ్గించుకోవడంలో ప్రపంచ రికార్డు సృష్టించామని వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెక్టు హెచ్.వై.దొర, సీజీఎంలు బి.రమేష్ ప్రసాద్, పి.రామమోహన్, జి.ఎం.ఎనర్జీ ఆడిట్ కె.వి.వి.సత్యన్నారాయణ, ఎస్.ఇ,. డి.పి.ఇ విభాగం. ఎస్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# Any Time Payment (ATP) Machine @ M.V.P.Colony Inaugurated





Eastern Power Distribution Company of A.P.Limited (APEPDCL) in its endeavor to enhance its customer service base has launched Any Time Payment (ATP) Machine for the convenience of its M.V.P.Colony in the City. Consumers now pay their electricity bills round the clock- 365 days, either by cash or cheque and get a receipt of the amount paid and the service number. ATP machine was inaugurated by Sri.N.Gulzar, I.A.S., Chairman and Managing Director, APEPDCL, at M.V.P. Electricity Substation, M.V.P. Colony on December 24, 2008.

With the technical support of Phoenix IT Solutions Ltd which will greatly benefit the consumers in payment of electricity bills. All the electricity consumers of Visakha patnam city can avail this facility.

Speaking on the occasion Sri N.Gulzar said ATP will help the consumers in paying the bills according to their convenience.

The ATP Machine has a touch screen, through which the consumers can enter their Service Number and pay the amount, and get a receipt/statement of the amount paid. The machine has the provision to take notes and coins. A separate slot will accept cheques in the same manner.

APEPDCL Directors Sri V.Suryanarayana, H.Y.Doara, Chief General Manager (O&CS) B.Ramesh Prasad and S.E. B.Seshukumarand Staff were present on this occasion.

# Farewell to Director





APEPDCL employees gave touching a farewell to its director C Sudhakar Reddy, who attained superannuation. He was felicitated at a function held at the Corporate office on July 1. The employees welcomed the new incumbent H Y Dora. Dora, promised to work for all round development of the company. The employees also felicitated General manager in Corporate office Sulaman Beig who attained superannuation. CGM M Rammohan Rao, V Manavalaya, Simhadri, Ramesh Prasad took part in the programme.

# ఏపీఈపీడీసీఎల్‌ను సందర్శించిన విదేశీ విద్యుత్ రంగ నిపుణులు



ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయాన్ని వివిధ దేశాలకు చెందిన విద్యుత్ రంగ నిపుణులు 24 నవంబర్ 2008న సందర్శించారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌లో (Central Institute for Rural Electrification) శిక్షణ పొందుతున్న ఏడు దేశాలకు చెందిన విద్యుత్ రంగనిపుణులు స్టడీ టూర్‌లో బాగంగా ఏపీఈపీడీసీఎల్‌లో చేపడుతున్న పలు సాంకేతిక,అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యుత్ రంగం ప్రణాళికలు,నిర్వహణ ("Planning & Management of Power Sector in Developing Countries") అనే అంశంపై రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఖజికిస్తాన్, మలాభీ, అఫ్ఘనిస్థాన్, సూడాన్, కాంగో, మారిషస్, తజికిస్తాన్ తదితర దేశాలకు చెందిన విద్యుత్ రంగనిపుణులు శిక్షణపొందుతున్నారు.

# కార్పొరేట్ లుక్ తో సర్కిల్ కార్యాలయాలు

ఏపీఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయాలను కార్పొరేట్ లుక్‌తో నిర్మించారు. శ్రీకాకుళం, విజయనగరం సర్కిల్ కార్యాలయాలు విశాలమైన గదులు,సమావేశమందిరాలతో నిర్మించారు. సర్కిల్ కార్యాలయాలను స్థానిక మంత్రులు ప్రారంభించారు.



శ్రీకాకుళం సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి దర్మాన ప్రసాదరావు స్థానిక ప్రజాప్రతినిధులు.




విజయనగరం సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి బొత్స సత్యన్నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు





# Eco friendly CFL Lamps Distributed ... for Energy Conservation





The Eastern Power Distribution Company of Andhra Pradesh Limited, for the first time in India launched the distribution of compact fluorescent lamps (CFL) at Musalayyapalem of Sagarnagar on Dec, 15th 2008. The programme was launched by MLA. T.Gurumurthy Reddy and the deputy mayor Dorababu. The APEPDCL has taken up this energy conservation programme on large-scale-covering about 6.5 lakh consumers in the district. The chief general manager, B.Ramesh Prasad, the SE, Mr. B.Seshukumar, GM(EA) K.V.V.Satyanarayana and D.E., S.V. Surya Pratap were also present

## ఉత్తమ అధికారులు

## పాలకొల్లు ఏడీఈ సేవలకు సత్కారం




ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పశ్చిమగోదావరి సర్కిల్ పాలకొల్లు ఏడీఈగా పనిచేస్తున్న డి.రఘు విశేషసేవలు అందిస్తూ స్థానిక ప్రజలనుంచి సత్కారాన్ని అందుకున్నారు. పాలకొల్లు ఏడీఈగా స్థానికుల జీవనంలోనూ జీవితాల్లోనూ విద్యుత్ వెలుగులునింపడంలో కృషిచేసినందుకు ఆయనను స్థానిక రోటరిఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో 2008 అక్టోబర్ 31న సన్మానించారు.

## ప్రతిభ



ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఎస్.ఈ., ఎసెస్‌మెంట్స్‌గా పనిచేస్తున్న కె.ఎస్.ఎన్.మూర్తి కూమార్తె మృధుల కుసుమ 2008 మార్చిలో జరిగిన ఇంటర్ పరీక్షల్లో అత్యధికంగా 965 మార్కులు సాధించారు. పదో తరగతిలో 543 మార్కులు సాధించిన మృధుల ఇంటర్ ఏలూరులోని శ్రీ చైతన్య కళాశాలలో చదువుకున్నారు



ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం లో పనిచేస్తున్న రాజా ఎస్.వి.కృష్ణ మోహన్ రావు కూమార్తె రాజా శ్రావ్యా 2008 మార్చిలో జరిగిన పదోతరగతి పరీక్షల్లో అత్యధికంగా 556 మార్కులు సాధించారు.

**ఏపీఈపీడీసీఎల్ కుటుంబంనుంచి చదువులో ప్రతిభ చూపించిన విజేతలకు ఈస్టర్న్ పవర్ త్రైమాస పత్రిక అభినందిస్తుంది.**

## ఏపీఈపీడీసీఎల్‌కు నూతన లోగో

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కొత్త లోగోవినియోగదారులముందుకు వెల్తుంది. ఇప్పటివరకు ఉన్న లోగోతో కంపెనీపేరు పూర్తిస్థాయిలో గుర్తింపు తీసుకు రాక పోవడంవల్ల ప్రస్తుతం ఉన్న పాత లోగోను కంపెనీ పూర్తిపేరు స్ఫురించేవిదంగా రూపొందించారు.కార్పొరేట్ కమ్యూనికేషన్ విభాగం రూపొందించిన లోగోను కొత్తలోగోగా గుర్తిస్తూ కంపెనీ యాజమాన్యం ఆమోదించింది. కొత్తగా రూపొందించిన లోగోను అన్ని అధికారిక కార్యకలాపాల్లోవినియోగించాలని కంపెనీ సీఎండీ ఎన్.గుల్జార్ 16 డిసెంబర్ 2008న అదేశాలు జారీచేశారు. రాష్ట్రంలోని ఉత్తరాంధ్రా మరియు ఉభయగోదావరి జిల్లాలకు విద్యుత్ పంపిణిచేస్తున్న సంస్థకు ఐదుజిల్లాల్లోని 4.08 మిలియన్ విద్యుత్ వినియోగదారులు ఏపీఈపీడీసీఎల్ పరిధిలోఉన్నారు. ప్రస్తుతం ఉన్న లోగో వినియోగదారుల్లో అంతప్రాచుర్యం పొందలేదు. ఏపీఎస్ఈబీ ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కోగా విభజించారు. అలాగే ఏపీ ట్రాన్స్‌కో పరిపాల సౌలభ్యం కోసం నాలుగు విద్యుత్ పంపిణీ కంపెనీలు ఏర్పాటుచేసింది. ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం కేంద్రంగా 2000 మార్చి 31న ఐదు జిల్లాల విద్యుత్ వినియోగదారులకు సేవలు అందిస్తోంది.

Published by Corporate Communication Wing, APEPDCL Editor : K.V.R. Prasad, Managar, Corporate Communiction
APEPDCL Corporate Office, APEPDCL, P&T Colony, Seethammadhara, Visakhapatnam - 530 013. Tel : 0891 2582110
Send your suggestions to :mgr_cc@apeasternpower.com www.apepdcl.gov.in or www.apeasternpower.com